ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.10.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రోజ్ గార్ మేళాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్తగా ఎంపికైన 51 వేల మంది యువతకు నియామక పత్రాలు పంపిణీ చేస్తారు.

2. బిజెపి ప్రభుత్వ హయాంలో గుజరాత్ రాష్ట్రం ఎంతో మార్పు చూసిందని, బహుళపక్ష అభివృద్ధిని సాధించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. రైస్ మిల్లర్ల ద్వారా వచ్చే మొత్తం దిగుబడిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారు, వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి రైతులకు హామీ ఇచ్చారు.

4. దేశ వ్యాప్తంగా ఈరోజు 2024 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.

## PM - ROZGAR MELA

రోజ్ గార్ మేళాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్తగా ఎంపికైన 51 వేల మంది యువతకు నియామక పత్రాలు పంపిణీ చేస్తారు. దేశ వ్యాప్తంగా 40 కేంద్రాలలో రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇచ్చే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిబంధ తకు ఈ రోజ్‌గార్ మేళా ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఈరోజు రోజ్‌గార్ మేళా కార్యక్రమంతో యువతకు ఉపాధి అవకాశాల కల్పనతో దేశాభివృద్ధికి తోడ్పడుతుంది. ఐజిఓటి కర్మయోగి పోర్టల్ లో అందుబాటులో ఉండే కర్మయోగి ప్రారంభం

ఆన్లైన్ మొడ్యూల్ ద్వారా నూతనంగా ఎంపికైన ఉద్యోగులు ఫౌండేషనల్ శిక్షణ పొందే అవకాశం పొందుతారు. ఈ ఉద్యోగా ల్లో సేవలు అందించేందుకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఈ పోర్టల్ లో 140 ఈ లర్నింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

**NSD**

**PM DHANVANTARI JAYANTI**

రేపు ధన్వంతరి జయంతి 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ న్యూఢిల్లీలో వైద్య రంగానికి సంబంధించిన సుమారు 12 వేల 850 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

**NSD**

**EVE PM MODI GUJARAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు గుజరాత్ లోని అ మ్రేలీ దాదాపు 4 ,800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేశారు . ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ ... నీటి సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. బిజెపి ప్రభుత్వ హయాంలో గుజరాత్ ఎంతో మార్పు చూసిందని , బహుళపక్ష అభివృద్ధిని సాధించిందని అన్నారు . సౌరా ష్ట్ర వంటి ప్రాంతాలకు నీటి సరఫరాతో రైతులు సంతోషించారని అన్నారు. సౌరా ష్ట్ర ప్రాంతంలో కీలక మార్పుకు కారణమైన సౌరి యోజనతో సహా అనేక ప్రభుత్వ పథకాలను మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ఈరోజు ప్రారంభించిన ప్రాజెక్టులతో రాష్ట్రంలోని సౌరాష్ట్ర , కచ్, జునాగద్, పోరుబందర్, కచ్ , భోతాధ్ జిల్లాలోని ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నా వ్డా నుండి చావం ద్ భారీ పైపుల నిర్మా ణంతో భోతా డ్, అమ్రెల్లి , జునాగ ద్, రాజ్ కో ట్, పోర్బందర్ జిల్లాలోని 1200 గ్రామాలకు చెందిన 67 లక్షల మంది ప్రజలకు అదనంగా 28 కోట్ల లీటర్ల నీటి సరఫరాతో లబ్ది పొందుతారని ప్రధానమంత్రి తెలిపారు. మోకర్ సాగర్ లోని కర్లీ రీఛార్జ్ రిజార్వాయర్ ను ప్రపంచ

స్థాయి సుస్థిరమైన పర్యావరణ హిత పర్యాటక ప్రాంతంగా మార్చే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపనలు చేశారు.

**NSD**

**ECI-GRIEVANCE:**

రైస్ మిల్లర్ల ద్వారా వచ్చే మొత్తం దిగుబడిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారు వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి రైతులకు హామీ ఇచ్చారు. ఈరోజు కొత్త ఢిల్లీలో రైస్ మిల్లర్ల కోసం భారత ఆహార సంస్థ ఫిర్యాదు, పరిష్కార వ్యవస్థను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ విషయం చెప్పారు. ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని , రిజిస్ట్రేషన్ నుంచి పరిష్కారం కనుగొనే వరకు పరిష్కార వ్యవస్థ ఆన్‌లైన్‌లో ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ పోర్టల్ విశేషాల గురించి మంత్రి మాట్లాడుతూ ... ఇందులో మిల్లర్లు తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని, సంబంధిత అధికారికి రియల్ టైమ్ ట్రాకింగ్ , ఆటోమేటెడ్ అసైన్‌మెంట్‌తో పరిష్కారాన్ని పొందగలరని ఆయన చెప్పారు.

NSD

**REV. EVE PRADHAN BHU**

భారత్ ప్రతి రంగంలో అభివృద్ధి చెందుతుందని ఈ అభివృద్ధికి దేశంలోని యువత కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అన్నారు. మెరుగైన భారతదేశ నిర్మాణంలో యువతకు బాధ్యత ఉందని ఆయన చెప్పారు. ఈరోజు ఉత్తర ప్రదేశ్ వారణాశి లో ఐఐటి (బి హెచ్ యు) 13వ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతున్నారు. ఈ సంస్థ పరిశోధన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు 4 వందల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఐఐటి (బి హెచ్ యు) ఉత్తమ విద్యార్థులకు మంత్రి పట్టాలు అందజేశారు. ఈ స్నాతకోత్సవ వేడుకలో వివిధ రంగాలకు చెందిన 19 వందల 54 మంది పట్టభద్రులు పాల్గొన్నారు.

**NSD**

**YUVA AAPDA MITRA SCHEME:**

నేషనల్ క్యాడెట్ కోర్, నెహ్రూ యువకేంద్ర సంగ టన్, జాతీయ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు చెందిన రెండు లక్షల 37 వేల మంది వాలంటీర్లకు యువ ఆప్ద మిత్ర పథకం కింద శిక్షణ ఇవ్వనున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఈరోజు కొత్త ఢిల్లీలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఏదైనా విపత్తు వస్తే సేవలందించడానికి సంసిద్ధత, ప్రతిస్పందన కోసం కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడానికి ఈ పథకం అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా గోవింద్ మోహన్ మాట్లాడుతూ... యువ ఆపద్ధర్మ మిత్ర పథకం కింద కనీసం 50 శాతం మంది మహిళలకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

NSD

**MUMBAI NOMINATIONS**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే , ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తో సహా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి షిండే kopri pachpakhadi నియోజకవర్గం నుండి నామినేషన్ దాఖలు చేసే ముందు థానేలో నిర్వహించిన భారీ ర్యాలీలో తన కుమారుడు ఎంపీ శ్రీకాంత్ షిండే, శివసేన నాయకుడు ప్రతాప్ sarnaik పాల్గొన్నారు. కాగా బరామతి స్థానం నుండి ఉపముఖ్యమంత్రి అజిత్ పవర్ నామినేషన్ దాఖలు చేశారు. బరామతి స్థానం మహా వికాస్ అగడి అభ్యర్థిగా అజిత్ పవార్ ప్రత్యర్థి, అల్లుడు యుగేంద్ర పవర్ ఇన్ సిపి నాయకుడు శరత్ పవర్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. మహీం స్థానం నుండి మహారాష్ట్ర నవనిర్మాణ సేన పార్టీ అధినేత రాజ్ థాక్రే కుమారుడు amith thavkerey నామినేషన్ సమర్పించారు. కాగా నామినేషన్ దాఖలు చేయడానికి రేపు చివరితేది.

**NSD**

MAHARASHTRA LIST

మరోవైపు మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ఈరోజు బిజెపి 25 మంది అభ్యర్థులతో మూడవ జాబితాను విడుదల చేసింది . వసాయ్ శాసనసభ నుండి స్నేహ ప్రేమ్ నాద్ దూబేకు పార్టీ టికెట్టు ఇవ్వగా నాగపూర్ పశ్చిమ స్థానం నుండి సుధాకర్ కోహాలే పోటీ చేయనున్నారు. సవ్నేర్ స్థానం నుండి అశీసు రంజిత్ దేశ్ ముఖ్ బరిలోకి దిగుతారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ఇప్పటి వరకు బిజెపి పార్టీ 146 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

**NSD**

**DAY JHARKHAND SCRUTINY**

ఝార్ఖండ్ తొలి విడత శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఈ దశలో మొత్తం 805 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు . ఈ దశలో మొత్తం 43 నియోజకవర్గాలకు వచ్చేనెల 13వ తేదీన పోలింగ్ జరుగుతుంది. కాగా అక్టోబర్ 30వ తేదీ వరకు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు.

**NSD**

**VIGILENCE WEEK:**

దేశ వ్యాప్తంగా ఈరోజు 2024 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు నుండి దేశం ప్రజా జీవితంలో సానుభూతిని ప్రోత్సహించడానికి , అవినీతి రహిత సమాజాన్ని సాధించడానికి "దేశం శ్రేయస్సు కోసం సమగ్రత సంస్కృతి" అనే ఇతివృత్తంతో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పరిపాలన, ప్రభుత్వ పరిపాలనలో నైతికత , పారదర్శకత అవసరం ఎంతో వుందని మంత్రిత్వ శాఖలు, విభాగాలు, పిఎస్‌యులు, బ్యాంకులు, అన్ని ఇతర సంస్థల్లోని ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేయడంతో ఈ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ వారం రోజుల్లో అవినీతికి వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తారు. న్యూఢిల్లీలోని CVC ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ శ్రీవాస్తవ , విజిలెన్స్ కమిషనర్ A S రాజీవ్ లు అధికారులతో

ప్రమాణం చేయించారు. కాగా , ఆకాశవాణి హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ హరిసింగ్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని అధికారుల తో ఈ ప్రతిజ్ఞ చేయించారు.

NSD

**DAY BIHAR NDA MEETING**

బీహార్‌లో పాట్నాలోని అన్నే మార్గ్ లోని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నివాసంలో నిర్వహించిన అధికార ఎన్‌డిఎ పార్టీల కీలక సమావేశం లో పార్టీ మధ్య సమన్వయం, ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల అనంతరం ఈ సమావేశం జరిగింది. ఈ ఉదయం ప్రారంభమైన సమన్వయ సమావేశానికి ఎంపీలతో పాటు జిల్లాల నుంచి అట్టడుగుస్థాయి నాయకులు కూడా హాజరయ్యారు.

**NSD**

**GOYAL-SAUDI VISIT**

కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖ మంత్రి పీయూష్ గోయల్ రేపటి నుంచి రెండు రోజుల పాటు సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనతో భారత్, సౌదీ అరేబియా దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సహకారాన్ని పెంపొందించేందుకు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం అవుతాయి. ఈ పర్యటనలో రియాద్ లో జరిగే భవిష్య పెట్టుబడుల పథకం 8వ ఎడిషన్ లో గోయల్ పాల్గొంటారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, వాణిజ్య సులభతరంలో సహకారాలను ప్రోత్సహించేందుకు సౌదీ కీలక మంత్రులతో పీయూష్ ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు.

**NSD**

**IMD WEATHER**

ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఉత్తర తీర ప్రాంతంలో భారీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భరత వాతావరణ శాఖ తెలిపింది . గురువారం వరకు కర్ణాటక తీర ప్రాంతంలో కూడా ఇవే

పరిస్థితి నెలకొంటాయని పేర్కొంది. ఇదిలా ఉండగా తమిళనాడు , పుదుచ్చేరి, కరైకల్, కేరళ, మహె, లక్షద్వీప్, కర్ణాటక, తీర దక్షిణ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది.

**NSD**

**ISRAEL REJECTS CEASEFIRE PROPOSAL**

గాజా స్ట్రిప్‌లో స్వల్పకాలిక కాల్పుల విరమణ పాటించాలని ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎల్ సిసీ చేసిన ప్రతిపాదనను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు తిరస్కరించారు. కైరోలో అల్జీరియా అధ్యక్షుడు అబ్దెల్‌మాడ్‌జిద్ టెబౌన్‌తో సంయుక్త విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు సిసీ ఈ ప్రతిపాదన చేశారు. అనేక మంది పాలస్తీనా ఖైదీల ను విడుదల చేయడానికి గాను నలుగురు ఇజ్రాయెలీ బందీలను మార్పిడి చేయడానికి ఈ రెండు రోజుల కాల్పుల విరమణను ప్రతిపాదించారు. దీని తరువాత, శాశ్వత సంధిని నెలకొల్పడానికి 10 రోజుల పాటు చర్చలు జరుగుతాయి. ఇరు దేశాల మధ్య శత్రుత్వానికి ముగింపు పలికేందుకు నెతన్యాహు నిరాకరించిన కారణంగా అమెరికా , ఈజిప్ట్, ఖతార్‌ల నేతృత్వంలో కాల్పుల విరమణ , ఖైదీల మార్పిడిని సులభతరం చేయడం కోసం చేసిన ప్రయత్నాలు ఆగిపోయాయి. గత అక్టోబరులో హమాస్ సరిహద్దు చొరబాటు పాల్పడిన తర్వాత ఈ సంఘర్షణ ప్రారంభమైన సంగతి తెలిసిందే.

**NSD**

**KAH DP-I 28.10.2024**

**PM - ROZGAR MELA**

Prime Minister Narendra Modi will distribute more than 51 thousand appointment letters to newly appointed youth tomorrow through video conferencing. The Rozgar Mela will be organised at 40 locations nationwide, with new recruits joining the Central Government across various Ministries and Departments. The Rozgar Mela highlights the Prime Minister's commitment to prioritising employment generation. It will empower the youth by providing them with meaningful opportunities to contribute to nation-building. The newly appointed recruits will have the opportunity to undertake foundational training through Karmayogi Prarambh, an online module available on the iGOT Karmayogi portal. Over